తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
18-03-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 52
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## సిద్దిపేటపై ఎందుకింత కక్ష రేవంత్ రెడ్డి..



- నువ్వు ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా సిద్దిపేటపై ఈర్ష్యాద్వేషాలేనా
- గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కోసం విడుదలైన 1,070 కోట్ల రూపాయల నిధులను ఎందుకు రద్దు చేశావు..

4

సిద్దిపేట నియోజకవర్గంలో మీరు రద్దు చేసిన 1,070 కోట్ల రూపాయల నిధులను పునరుద్ధరించి నిలిచిపోయిన అభివృద్ధి కొనసాగించాలి, సిద్దిపేటపై ఎందుకింత కక్ష రేవంత్ రెడ్డి...నువ్వు ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా సిద్దిపేటపై ఈర్ష్యాద్వేషాలేన అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ నెల 22న సిద్దిపేట కు వస్తున్న రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ వ్రాసారు..



## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

- పార్టీ నేత కెసి వేణుగోపాల్‌తో భేటీ



## లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన గవర్నర్

**హైదరాబాద్,మార్చి17, సిరి న్యూస్‌టుడే:**

తెలంగాణ లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. గవర్నర్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆహుతులను స్వయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇక్కడికి విచ్చేసిన విశిష్ట అతిథులకు, ఆహ్వానితులకు,

మిగతా 3వ పేజీలో..

## సిక్స్ ప్యాక్ పైల్
# ఎక్కడ పోయింది

### సిఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా



- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు

**హైదరాబాద్,మార్చి17, సిరి న్యూస్‌టుడే:**

తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డు పడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు

మిగతా 2వ పేజీలో..



## హ్యామ్ రోడ్ల పేరుతో
# 18వేల కోట్ల కుంభకోణం

- కమిషన్ల కోసం 10 శాతం మొబిలైజేషన్ చెల్లింపు
- కాంగ్రెస్ ఎన్నికల ఖర్చు కోసం రేవంత్ సన్నాహాలు
- మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపణలు

**హైదరాబాద్, మార్చి17, సిరి న్యూస్‌టుడే:**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అసెంబ్లీలో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట సుమారు రూ.18 వేల కోట్ల స్కాం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారని.. ఇప్పుడు 10 శాతం మొబిలైజేషన్ ఇస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. ఈ రకంగా రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణం జరుగుతోంది. హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ లో రూ.12 వేల కోట్లు, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో రూ.6 వేల కోట్లు కలిపి భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారు. ఇప్పుడు అదే ప్రభుత్వం 10 శాతం

మిగతా 2వ పేజీలో..

## కేంద్ర నిధుల కోసం పోరాడండి

- విభజన హామీల కోసం పట్టుపట్టండి
- ఎంపీలతో జితేందర్ రెడ్డి ప్రత్యేక సమావేశం

3

## అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

- సిఎం రేవంత్‌ను తీసుకు వస్తా
- కెసిఆర్‌ను మీరు తీసుకు రావాలి
- మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం

**హైదరాబాద్,మార్చి17, సిరి న్యూస్‌టుడే:**

అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆరఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ

మిగతా 3వ పేజీలో..



## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా
# ఢిల్లీ వెళ్తాం

- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు

3





3

## మీ సాయం మాకక్కర లేదు..
### మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక



3

## దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

## రోహిత్ రెడ్డి వ్యవహారంపై
# బిఆర్ఎస్ సీరియస్

- షాకాజ్ నోటీసులు జారీ చేసిన గులాబీ పార్టీ
- వారంలోగా సవివరమైన వివరణ ఇవ్వాలని ఆదేశం
- లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరిక



**హైదరాబాద్,మార్చి17, సిరి న్యూస్‌టుడే:**

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆరఎస్ బిగ్ షాక్ ఇచ్చింది. రోహిత్‌కు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు బీఆరఎస్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. 'డ్రగ్స్ కేసులో మీ ప్రమేయం ఉన్నట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయి. అదే విధంగా పోలీస్ కేసు నమోదు అయిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలు

మిగతా 2వ పేజీలో..



## కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే
# ఎమ్మెల్యే సంజయ్

- తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయ్ మాత్రమే
- మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

2

## రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

- 61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్లు' పంపిణీ ప్రారంభం
- ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- 20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'
- 22న నర్మెట్టలో సిఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్,మార్చి17సిరి న్యూస్‌టుడే:**

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ

మిగతా 2వ పేజీలో..

# ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

- **పార్టీ నేత కెసి వేణుగోపాల్‌తో భేటీ**

**న్యూఢిల్లీ,మార్చి17సిరి న్యూస్‌టుడే:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. నేరుగా ఎఐసీసీ నూతన కార్యాలయం 'ఇందిరా భవన'లో జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. భేటీలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఇకపోతే తాజా రాజకీయాలతో పాటు, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలపైనా చర్చించారని తెలుస్తోంది. తెలంగాణ నుంచి కూడా పలువురు నేతలు ప్రచారంలో పాల్గొనబోతున్నారు. ఇందులో సిఎం రేవంత్ కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు కేసి వేణుగోపాల్‌కి వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## హ్యామ్ రోడ్ల పేరుతో
# 18వేల కోట్ల కుంభకోణం

**మొదటిపేజీ తరువాయి**

మొబిలైజేషన్ ఇస్తోంది. ఇందులో కమిషన్లు తీసుకుని ఎన్నికల ఖర్చు కోసం పంపబోతున్నారు. ఈ వ్యవహారం పెద్ద స్థాయి స్కాం గా మారే ప్రమాదం ఉంది' అని ఆరోపించారు.ఈ టెండర్లకు సీఓటీ అనుమతి కూడా అవసరం లేకుండా, డిపార్ట్‌మెంట్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 34 టెండర్ ప్యాకేజీలలో ఇప్పటికే 24 టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల మధ్య కుమ్మక్కుతో 20 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు టెండర్లు వేయించారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజల డబ్బును కాపాడాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



## రోహిత్ రెడ్డి వ్యవహారంపై
# బిఆర్ఎస్ సీరియస్

**మొదటిపేజీ తరువాయి**

తీసుకోవడానికి నోటీసులు జారీ చేసినట్లు' నోటీసుల్లో పేర్కొంది. ఈ వ్యవహారం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి పేరుతో నోటీసులు జారీ అయ్యాయి.
ఈ అంశంపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని బీఆరఎస్ ఆదేశించింది. గడువులోపు సంతప్తికరమైన వివరణ ఇవ్వకపోతే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకుంటామని పార్టీ అధిష్ఠానం హెచ్చరించింది.
ఇకపోతే పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆరఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరిం చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ విడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు.
ఈ వార్తలు విస్తతంగా విడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు. బీఆరఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆరఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు.
అలాగే పార్టీ ప్రతితష్ట, విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశాలు కల్పించాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాలను దష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు
ఈ నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోపు విడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై జవాబును స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నోటీసులు ద్వారా ఆదేశిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు,
అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు. గడువు తేదీలోగా సంతప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే విపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

**మొదటిపేజీ తరువాయి**



హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆరఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.
పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్దాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆరఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్టాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

- **తనతో కలసి పనిచేయాలనడానికి ఆయన ఎవరు?**
- **ఇంతకు ఆయన ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి**
- **నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ బంధాన్ని తెంపే కుట్ర**
- **తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయ్ మాత్రమే**
- **మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**జగిత్యాల,మార్చి17సిరి న్యూస్‌టుడే:**



తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపి ఏందుకు బిఆర ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆరఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆరఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్ అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నలు కురిపించారు. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన చైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివద్ధిలో భాగం కాదా?. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు అభివద్ధిలో లేవా?. నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్దంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా. కానీ ఉండే పరిస్థితులు తేకపోతే ఏమి చేస్తాం. ఇంట్లో వుడుము వస్తే ఇల్లు ఇడిచి పెడతాం.. అలాగే సంజయ్ ఉడుము లాగా వచ్చి కాంగ్రేస్లో చేరాడు. ప్రజలు ఎవరికి ఏ బాధ్యత ఇస్తే అది నిర్వర్తించాలి. ప్రజలు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించకుండా ఉంటే వారు ఆ పదవికి అనర్హుడు' అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

**మొదటిపేజీ తరువాయి**



శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక చేసిన రంగరెడ్డి జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక 'ఫార్మర్ కిట్లను' అందజేసి రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుమందుల మితివిరిన వాడకం వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు వాతావరణం కలుషితం అవుతున్న తరుణంలో, మన పూర్వీకులు ఆచరించిన ప్రకతి వ్యవసాయ పద్ధతులే రైతులకు, సమాజానికి క్షేమకరమని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి, ఒక్కో క్లస్టర్ నుండి 125 మంది చొప్పున మొత్తం 61,125 మంది రైతులను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. వీరికి అవగాహన తో పాటుగా ఫార్మర్ కిట్లను అందజేశారు. 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'రైతు మహోత్సవ' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. 50కి పైగా స్టాల్స్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటుందని అన్నారు. 22న ముఖ్యమంత్రి చేతుల వి□దుగా యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. లైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక ఆదాయాన్ని గడించాలని మంత్రి ఆకాంక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమంలో లక్ష్యానికి మించి 110శాతం నమోదు చేసి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలచి కేంద్ర ప్రభుత్వం ద్వారా 422.64 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకం పొందడంలో కీలక పాత్ర పోషించిన వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు జిల్లా వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా మంత్రి భినందించారు ప్రకతి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణను దష్టిలో ఉంచుకుని రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని సూచించారు. రూ42 కోట్లతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 489 క్లస్టర్లు దాదాపు 61,125 ఎకరాలలో ఈ సంవత్సరం ప్రకతి వ్యవసాయం సాగు విధానంలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికా చేయడం జరిగిందని అందుకు గాను 61,125 మంది రైతులను ఎంపిక చేసి రైతు వేదికలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేసారు. అంతే గాక వీరికి సాగులో మరియు మార్కెటింగ్ లో తోడ్పడే విధంగా కషిసఖి లను క్లస్టర్ కు ఇద్దరు చొప్పన నెలకి 5000 గౌరవ వేతనం ఇచ్చి నియమించడం జరిగిందని తెలిపారు. ప్రకతి వ్యవసాయానికి అవసరమైన బీజామతం, జీవామతం, దశపర్ణి వంటి జీవ ఉత్పాదకాలు స్వయంగా తయారు చేసుకోలేని రైతుల కోసం ప్రభుత్వం జీవ ఉత్పాదక తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు రూ లక్ష కేటాయించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నర్మెట్టలో రైతు మహోత్సవాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ, పశు సంవర్ధక మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే దాదాపు 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22న నర్మెట్టలో ముఖ్యమంత్రి గారి చేతుల విదుగా మొదటి విడుత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 20,600/` కోట్ల రైతు రుణమాఫీ ఒకే దఫాలో విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.అంతేగాక గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 9 రోజులలో 9000/` కోట్లు రైతు ఖాతాలలో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా నూనె గింజలు, పప్పు దినుసులు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయం అందించడంలో సహకరిస్తుందని, ప్రకతి విపత్తులు, పక్షులు, జంతువుల వల్ల కలిగే నష్టాలు తక్కువగా ఉంటాయని మంత్రి వివరించారు.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా

# ఢిల్లీ వెళతాం

హైదరాబాద్,మార్చి17(సిరి న్యూస్ టుడే):



కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆరఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'విరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆరఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే విరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్టాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆరఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధాన మంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసా`లంల్లనా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆరఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఎ`లాప్ అయింది బీఆరఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



# లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి

లోక్ భవాని పరివార్ సభ్యులకు మరియు కళాకారులకు పేరు పేరున నాహృదయ పూర్వక నమస్కారములు అని అన్నారు. వి అందరికీ శ్రీ 'పరాభవ' నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ నూతన సంవత్సరం వి కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అరవై ఏళ్ల కాలచక్రంలో 'పరాభవ' 40 వ సంవత్సరం.. పరాభవ అంటే.. మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి, విజయానికి పునాది వేసేదని అర్థం. ఈ సంవత్సరం మనందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని నా విశ్వాసం అని గవర్నర్ శుక్లా ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్రం మరియు దేశం సర్వతోముఖాభి వృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, మరింత నిబద్ధతతో, సేవాభావంతో మన లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. ఉగాది అంటేనే కొత్త శకం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితంలోని కష్ట సుఖాల కలయికను సూచిస్తుంది. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ కళకళలాడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.
ఇదిలావుంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉందని శ్రీధర్‌బాబు అన్నారు.

# కేంద్ర నిధుల కోసం పోరాడండి

న్యూఢిల్లీ,మార్చి17(సిరి న్యూస్‌టుడే):

ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి అందుబాటులో ఉన్న ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపీలు కేంద్రం నుంచి నిధులు రాబట్టేలా క□షి చేయాలని సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ నూతనంగా సెక్రెటరీ కోఆర్డినేషన్ హోదాలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సాయంత్రం ఈ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై ప్రత్యేక చర్చ జరిగింది. ముఖ్యంగా విభజన హావి□ల అమలు, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఏ.పీ. జితేందర్ రెడ్డి.. ఎంపీలకు వివరించారు.
అలాగే ఎంపీల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి నుంచి సలహాలు స్వీకరించారు. వీలైనంత వరకు తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా ఎంపీలు కషి చేయాలని సూచించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర కీలక అంశాలపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వీలైనంత త్వరగా పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా ఎంపీలు కషి చేయాలని ఏ.పీ. జితేందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయల్, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, తెలంగాణ భవన్ అధికారులు పాల్గొన్నారు.

# దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- **పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే**
- **పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం**
- **ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు**

న్యూఢిల్లీ,మార్చి17(సిరి న్యూస్‌టుడే):



ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతత్వ సెలవుల పై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్`2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

# అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. 'వి□రు వి□ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆరఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ`ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివ□ద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్టానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ వి□డియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## యువతకు ఉన్నత విద్యా మండలి కొత్త కోర్సులు

హైదరాబాద్,మార్చి17(ఆరఎనఎ):

తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస' అనే అంశంపై మంగళవారం టి`సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు తమ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కలలను నిజం చేసేందుకు తెలంగాణలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించా మన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ( అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికీ మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్ అండ్ ప్రయివేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని బాలకిష్టారెడ్డి వివరించారు. కళాశాలల్లో క్వాలిటీ టీచింగ్, మానిటరింగ్, అకడమిక్ పార్టిసిపేషన్, రీసెర్చ్ తదితర అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఛైర్మన్ సూచించారు. వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రై□మ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ వంటి ప్రత్యేక కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు తగిన సలహాలు`సూచనలు అందిస్తున్నామన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- **ఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

హైదరాబాద్,మార్చి17(సిరి న్యూస్‌టుడే):

జర్నలిస్టుల సంక్షే మానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్`ఏ`ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల
గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హావి ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని



హావి ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ విడియా అకాడవి ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సాయం మాకక్కర లేదు..

- **అమెరికా చాలా శక్తివంతమైన దేశం**
- **హార్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం**
- **మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక**

వాషింగ్టన్,మార్చి17(సిరి న్యూస్‌టుడే):

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం వి□డియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంత□ప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు.
యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంత□ప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు.
అమెరికా`ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.



# ప్రకృతి సాగుతో లాభాల దారి

## రైతులకు అవగాహన కార్యక్రమం







**మునిపల్లి, మార్చి 17 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలంలోని బుధేరా రైతు వేదిక వద్ద జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి ఆధారిత సాగు పద్ధతులు అవలంబిస్తే భూమి సారవంతం పెరుగుతుందని, దిగుబడులు కూడా మెరుగవుతాయని తెలిపారు. రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందని వివరించారు. ఈ విధానాలను ప్రతి రైతు అనుసరించి ఆరోగ్యకరమైన పంటలను పండించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు. అదనపు వ్యవసాయ అధికారి సత్యనారాయణ, సాంకేతిక అదనపు వ్యవసాయ అధికారి శ్రీదేవి, సాంకేతిక వ్యవసాయ అధికారి ప్రేమ, అరణ్య పర్మాకల్చర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పద్మ, వ్యవసాయ అధికారి అనితా, పోల్కంపల్లి సర్పంచ్ వీరేశం, బుధేరా సర్పంచ్ మల్లేశం, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు హాజరయ్యారు.

# వ్యాధి నివారణ టీకాలు



**తూప్రాన్ మార్చు 17 సిరి న్యూస్**

తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో సోమవారం రోజు పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను మెదక్ జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు టీకాల కార్యక్రమ పనితీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు గాలికుంటు వ్యాధి వైరస్ వ్యాప్తి వలన ఒక పశువు నుండి మరో పశువుకు వేగంగా సోకుతుంది అని వ్యాధి గ్రస్త పశువు నోట్లో మరియు గిట్టలలో పుండ్లు ఏర్పడి మేత మేయడం జరుగదు సరిగా నడవడం రాదు అధిక జ్వరం వస్తుంది పాడి పశువులు పాల ఉత్పత్తి తగ్గుతుంది నోట్లో నుండి చొంగ కారుతుంది పశువుల పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుంది అని రైతులకు తెలిపారు ఈ కార్యక్రమం లో తూప్రాన్ మండల పశు వైద్య అధికారిని డాక్టర్ లక్ష్మి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి ఉప కేంద్రం పశువైద్య సహాయకులు లింగమూర్తి గోపాలమిత్ర అశోక్ గ్రామ వార్డు మెంబర్లు రైతులు పాల్గొన్నారు

# నేడే తై బజార్ వేలం

**తూప్రాన్ మార్చ్ 17 సిరి న్యూస్**




తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలోని పలు దుకాణాల వాహనాల పశువుల తై బజార్ వేలం పాట కార్యక్రమం బుధవారం ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ మరియు పశువుల సంత వేలం నిర్వహించబడునని పాల్గొనదలచిన అభ్యర్థులు తై బజార్ వేలంలో పాల్గొనుటకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి 1,00,000/- ఒక్క లక్ష రూపాయలు ధరావత్ పశువుల సంత వేలంలో పాల్గొనుటకు 50,000/- యాభై వేల రూపాయలు ధరావత్ కట్టి పాల్గొనగలరని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు

# మహిళా స్వయం సంఘాలకు భవనం నిర్మించాలి

- గుమ్మడిదల మహిళా సంఘాల వినతిపత్రం
- అధికారులతో చర్చించి నిర్మాణం చేపట్టుతాం
- చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌కు



**గుమ్మడిదల మార్చి 17 (సిరి న్యూస్):**

గుమ్మడిదల పురపాలక సంఘంలో స్వయం సహకార సంఘాల భవన నిర్మాణం అవసరమని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల పురపాలక సంఘంలో మహిళా సంఘాల కార్యకలాపాల కోసం మహిళా భవనం నిర్మించాలని కోరుతూ గుమ్మడిదల స్వయం సహకార సంఘాల మహిళలు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కత్తుల రమేష్, అబిశెట్టి రాజశేఖర్, సురభి కుమార్ గౌడ్, నాయకులు తుపాకుల రాజు, హుస్సేన్, వార్డు అధికారులు ప్రభాకర్, సంగీత, మహిళా స్వయం సంఘాల మహిళలు బుచ్చమ్మ, బి. లక్ష్మి, అమృత, స్వప్న, నాజియా, పీ. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**భవన నిర్మాణం కోసం వినతి పత్రం**

గుమ్మడిదల మున్సిపాలిటీ లో మహిళా స్వయం సంఘాల కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సొంత భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ స్వయం సంఘాల మహిళ ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మహిళల సాధికారతకు, సంఘాల అభివృద్ధికి భవనం అత్యవసరమని విద్య పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గుమ్మడిదల పరిధిలో మొత్తం 164 మహిళా సంఘాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1640 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం సంఘాలకు స్వంత భవనం లేకపోవడంతో సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రత్యేక భవనం అవసరమని పేర్కొన్నారు. భవనం ఏర్పాటు చేయడం ద్వారా సంఘాల కార్యకలాపాలు మరింత విస్తృతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలకు శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు సులభంగా అమలు చేయవచ్చని వారు వినతిపత్రంలో కోరారు.




# సిద్దిపేట అభివృద్ధి పై అక్కసు పెట్టుకొని ఎట్లా అడుగు పెడతావు రేవంత్ రెడ్డి

- సిద్దిపేటపై ఎందుకింత కక్ష రేవంత్ రెడ్డి...
- నువ్వు ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా సిద్దిపేటపై ఈర్ష్యా ద్వేషాలేనా
- గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కోసం విడుదలైన 1,070 కోట్ల రూపాయల నిధులను ఎందుకు రద్దు చేశావు..
- ఆ నిధులను పునరుద్ధరించి సిద్దిపేట నియోజకవర్గంలో అడుగు పెట్టు..
- కక్షపూరితంగా నువ్వు రద్దు చేసిన నిధుల గురించి.. ఆగిపోయిన పనుల గురించి మా సిద్దిపేట ప్రజలకు ఏం సమాధానం చెబుతావు..
- అభివృద్ధిపై ఆనాడు నువ్వు చేసిన విమర్శలను, నీ ఓర్వలేని తనాన్ని మా ప్రజలు మర్చిపోలేదు..
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇక్కడ ఒక్క పనైనా చేశారా..
- ప్రారంభించేందుకు వస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిధులు కూడా మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విడుదలైనవే..
- రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు *

**సిద్దిపేట మార్చి 17( సిరి న్యూస్)**

సిద్దిపేట నియోజకవర్గంలో మీరు రద్దు చేసిన 1,070 కోట్ల రూపాయల నిధులను పునరుద్దరించి నిలిచిపోయిన అభివృద్ధి కొనసాగించాలి, సిద్దిపేటపై ఎందుకింత కక్ష రేవంత్ రెడ్డి...నువ్వు ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా సిద్దిపేటపై ఈర్ష్యాద్వేషాలేన అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ నెల 22న సిద్దిపేట కు వస్తున్న రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ వ్రాసారు.. మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత అధికారికంగా సిద్దిపేట నియోజకవర్గంలో అడుగుపెడుతున్నందుకు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా స్వాగతిస్తున్నానని, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిద్దిపేట పేరెత్తనిదే మీకు రోజు గడిచేది కాదని సిద్దిపేట అభివృద్ధిపై మీరు ప్రదర్శించిన ఈర్ష్యాద్వేషాలను మా నియోజకవర్గ ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని లేఖలో పేర్కొన్నారు.. ఆనాడు కలలో కూడా సిద్దిపేటను తలచిన మీరు ఈనాడు అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సిద్దిపేట అనే నియోజకవర్గం ఒకటుందనే విషయాన్ని మరచిపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు... సిద్దిపేట అభివృద్ధిని విస్మరించడమే గాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులను పూర్తిగా రద్దు చేశారని, నిధులు రద్దు కావడంతో 27 నెలలుగా పనులు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు..బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సిద్దిపేట నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల కోసం రూ.1070.73 (ఒక వెయ్యి డెబ్బై కోట్ల డెబ్బై మూడు లక్షల రూపాయలు) కేటాయింపు జరిగిందని . ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి కొనసాగిస్తుండగా అర్ధాంతరంగా ఈ నిధులను మీరు రద్దు చేశారు. దీంతో పనులన్నీ ఆగిపోయాయి. చేసిన పనులకు కూడా నిధులు మంజూరు చేయకపోవడం దుర్మార్గమన్నారు... ఈ పనులన్నీ జరిగితే సిద్దిపేట భవిష్యత్తు మరోలా ఉండేది. సిద్దిపేట ప్రగతిపై కక్షపూరితంగా వ్యవహరించకుండా వెంటనే మీరు రద్దు చేసిన నిధులను పునరుద్ధరించాలన్నారు.అర్ధాంతరంగా ఆగిన పనులు జరిగేలా చర్యలు తీసుకొని మీ గౌరవాన్ని కాపాడుకోండి.




**సిద్దిపేట కు వస్తున్న మీకు మీరు రద్దు చేసిన ఆగిన పనుల వివరాలు..**

– ప్రభుత్వ వెటర్నరీ కళాశాల
– రంగనాయకసాగర్ టూరిజం
– కోమటిచెరువు శిల్పారామం
– సిద్దిపేట నియోజకవర్గ ఔటర్ రింగు రోడ్డు
– తోర్నాలలో బిఎస్సీ అగ్రికల్చర్ కళాశాల
– మిట్టపల్లిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భవనం
– సిద్దిపేటలో క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ హబ్
– టు టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం
– త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం
– సిద్దిపేట– ఇల్లంతకుంట ఫోర్‌లేన్ రోడ్డు
– సిద్దిపేట– కిష్టాపూర్ రహదారి
– సిద్దిపేటలో మల్టీపర్పస్ ఆడిటోరియం
– సిద్దిపేట బ్లాక్‌ఆఫీస్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్





# గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు

- స్థిరమైన మద్దతు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి



**పటాన్ చెరు, మార్చి 17, (సిరి న్యూస్):**

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు చేపట్టిన కార్యక్రమాలకు హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉదారమైన విరాళాలు, స్థిరమైన మద్దతుకు గుర్తింపుగా మంగళవారం ఒక జ్ఞాపికను, అవార్డును అందజేశారు. ఈ ప్రశంసా పత్రంలో గీతం యొక్క నిస్వార్థ నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో దాని ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయని, విస్తృత సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మకు అందజేశారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగేళ్లగా గీతంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. రక్తదానం యొక్క ప్రాణ రక్షక ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విద్యార్థులలో కరుణ, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ప్రాణాలను కాపాడటంలో సహాయపడి, ఇతరులను కూడా ఇటువంటి గొప్ప కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించే విద్యార్థుల ఉదారతను, నిస్వార్థ సహకారాన్ని నిర్వాహకులు ప్రశంసించడం తో ఈ కార్యక్రమానికి విస్తృత ప్రశంసలు లభించాయి.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గీతం డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు ఈ అవార్డును అందుకోవడం పై హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు. ఇటువంటి ప్రభావవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# సంయుక్త విజయంతో లోనికలాన్ పాఠశాలకు గర్వకారణం

**మునిపల్లి, మార్చి 17 (సిరి న్యూస్):**



మునిపల్లి మండలంలోని లోనికలాన్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న చిట్కుల సంయుక్త నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి సీటు సాధించింది. 100 మార్కులకు గాను 90 మార్కులు సాధించి, 58వ ర్యాంకు పొందింది.ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల కృషి ప్రధాన కారణమైంది. ముఖ్యంగా హెడ్‌మాస్టర్ వీరయ్య, వెంకటరామిరెడ్డి, ఐ సైఫ్ అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం వల్లే సంయుక్త ఈ స్థాయి విజయాన్ని అందుకుందని సంయుక్త తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు అభినందించారు. సంయుక్త భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆలయ దొంగలు అరెస్ట్

- బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం


**రామచంద్రాపురం, మార్చి 17 (సిరి న్యూస్):**



ఆర్సీ పురం పోలీస్ స్టేషన్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అలవాటైన నేరస్తులను అరెస్ట్ చేసి కీలక కేసును ఛేదించారు. అశోక్‌నగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో మార్చి 9-10 మధ్య రాత్రి జరిగిన దొంగతనం కేసులో వీరిని పట్టుకున్నారు.ఆలయ కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, కందాడ మహేందర్ రెడ్డి, ఉప్పు సాయి కుమార్, నమాలి శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో భాగంగా నిందితులు ఆటోలో తిరుగుతూ సీసీటీవీ కెమెరాలు, సరైన లైటింగ్, భద్రతా సిబ్బంది లేని ఆలయాలను ముందుగానే గుర్తించి రాత్రివేళల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. దొంగిలించిన బంగారం, వెండి ఆభరణాలను నమాలి శ్రీనివాస్ ద్వారా విక్రయించేవారని పోలీసులు తెలిపారు.నిందితులపై సంగారెడ్డి, మెదక్, సైబరాబాద్ ప్రాంతాల్లో అనేక కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ముఖ్యంగా మహేందర్ రెడ్డి పై ఇరవై ఏడు కేసులు, సాయి కుమార్ పై పదకొండు కేసులు, శ్రీనివాస్ పై పది కేసులు ఉన్నట్లు గుర్తించారు.నిందితుల వద్ద నుంచి సుమారు 6.2 తులాల బంగారం, 8 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో కిరీటాలు, పూజా సామగ్రి, ఇతర ఆలయానికి చెందిన విలువైన వస్తువులు ఉన్నాయి.ఈ కేసును ఛేదించడంలో ఆర్సీ పురం పోలీస్ బృందం కీలక పాత్ర పోషించగా, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు వేగంగా కొనసాగింది. ఏసీపీ శ్రీనివాస్ కుమార్, ఎస్‌హెచ్‌ఓ జగన్నాథ్ , డిఐ శ్రీకర్ రాజు లు ప్రెస్ మీట్ నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు.పోలీసులు ఆలయ యాజమాన్యాలకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రాత్రివేళల్లో భద్రతా సిబ్బందిని నియమించడం, విలువైన ఆభరణాలను భద్రపరిచే చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అధికారులు ప్రోటోకాల్ పాటించరా..?

- ప్రోటోకాల్ విషయంలో గతంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?
- హెచ్పివి వాక్సినేషన్ కార్యక్రమంలో ప్రధాని, ఎంపీ ఫోటోలు పెట్టరా?
- అధికారులపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు.



**రామాయంపేట, మార్చి 17 (సిరి న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రధాని మోడీ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారి ఫ్లెక్సీలో ఫోటోలు లేకపోవడం చాలా బాధాకరం.ఈ విషయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూగతంలో కూడా ఈ ప్రోటోకాల్ విషయంలో కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేసినప్పటికీ దానిపైన ఇప్పటివరకు కూడా చర్యలు చేపట్టక పోగా మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రారంభించిన హెచ్ పి వి కార్యక్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఫ్లెక్సీలో ప్రధానమంత్రి ఫోటో లేకపోవడం ,స్థానిక ఎంపీ ఫోటో లేకపోవడం శోచనీయం బాధాకరమన్నారు.అధికార యంత్రాంగానికి గతంలో అనేకసార్లు కూడా ఈ ప్రోటోకాల్ విషయంలో ఫిర్యాదులు చేసిన కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఉంది. ఈ ప్రోటో కాల్ విషయంలో ఎంపీ రఘునందన్ రావుకు సమాచారం కూడా ఇవ్వకపోవడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిశీలిస్తున్న అని తెలిపారు.ఈ విషయంలో కలెక్టర్ కల్పించుకొని ఇటువంటి తప్పిదాలు జరగకుండా అధికార యంత్రాంగాన్ని అధికారులను ఆదేశించాలని సూచించారు. తప్పు చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తా ఉన్నాం. అనవసరంగా భారతీయ జనతా పార్టీ నాయకుల, కార్యకర్తల సహనాన్ని పరీక్షించినట్టయితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.ఈ విధంగా ఎంపీ కి సమాచారం లేని ప్రోటో కాల్ పాటించని, కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటామని తెలియజేస్తా ఉన్నాం. ఇప్పటికైనా కలెక్టర్ కల్పించుకొని స్పందించినట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

- చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం
- ఉగాది వేడుకలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి

**పటాన్ చెరు, మార్చి 17, (సిరి న్యూస్):**



తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభం, తొలి పండుగ ఉగాది పర్వదినం పురస్కరించుకొని మార్చి 19 వ తేదీన. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఉగాది పర్వదినం సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో గ్రామ, పుర ప్రముఖుల సమక్షంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6 గంటలకు హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమ, సింధూర అర్చన, నూతన వస్త్రాలంకరణ వేడుకలు నిర్వహించడంతో పాటు.. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ పఠనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై పర్వదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాయికాడి విజయ్ కుమార్, సభ్యులు వంగారి అశోక్, చంద్రశేఖర్, గోలి మల్లేష్, మల్లేష్ యాదవ్, గుండమల్ల రాజు, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ భవన్‌లో ఉగాది ముందస్తు వేడుకలు

**హైదరాబాద్, మార్చి 17 (నవజ్యోతి ప్రతినిధి):**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఈ పండుగ ఒకే తాటిపైకి తీసుకువస్తుందని ఆయన అన్నారు. కొత్త సంవత్సరాన్ని ప్రతి ఒక్కరూ నూతన ఆశయాలతో స్వాగతించాలని సూచించారు. ఈ సందర్భంగా గవర్నర్ తన ప్రసంగంలో కృషి, అంకితభావం, నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రజలను ప్రోత్సహించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిస్వార్థ సేవా భావంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన కళాకారులు ప్రదర్శించిన నృత్య, సంగీత కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ వ్యవహారాల మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు, సైన్యాధికారులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు, రాష్ట్ర పోలీసు శాఖాధిపతి బి. శివధర్ రెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

# ఆత్మ కమిటీకి నిధులు కేటాయించాలి

- రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రణాళిక
- వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మెన్ కోదండ రెడ్డి గారికి నియోజకవర్గాల ఆత్మ కమిటీ ఛైర్మెన్‌ల వినతి

**గుమ్మడిదల, మార్చి 17 (సిరి న్యూస్):**




రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని నియోజకవర్గాల ఆత్మ కమిటీ ఛైర్మెన్‌లు వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మెన్ కోదండ రెడ్డి ని కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. రైతుల అభివృద్ధి, అవగాహన కార్యక్రమాలు మరియు చైతన్య సదస్సులు నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తే మరింత విస్తృతంగా సేవలు అందించగలమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ ఛైర్మెన్‌లు మాట్లాడుతూ రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. నిధులు సమకూరితే ప్రతి నియోజకవర్గంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దగల మని తెలిపారు. రైతుల సంక్షేమం లక్ష్యంగా ఆత్మ కమిటీ కార్యక్రమాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మెదడును పాడుచేసే అలవాట్లు ఇవే..!

మన అలవాట్లే మనల్ని కంట్రోల్ చేస్తాయి. మన ఆలోచనా తీరును, మన సామర్థ్యాన్ని కూడా. అదెలా అంటే వీటన్నింటికీ మూలాధారమైన మెదడుపై ప్రభావం చూపి. అవును మనకు ఉన్న ప్రతి అలవాటు కూడా మెదడుపై కొంత ప్రభావాన్ని చూపుతుంది. అది మంచి అలవాటైనా.. చెడ్డ అలవాటైనా. మనం పూర్తిగా ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన మెదడు ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో బయలకు మనం ఎంత దిట్టంగా కనిపించిన లోపల సమస్యలు కుంగదీస్తుంటాయి. మన శరీరంలో అన్ని అవయవాలు మెదడుపై ఆధారపడే పనిచేస్తాయి. మెదడు ఇచ్చిన సూచనల మేరకే అవయవాలు తమ పనిని చేస్తాయి. కానీ మనకు ఉండే కొన్ని అలవాట్లు మెదడును పాడు చేస్తాయని, తద్వారా మన పూర్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని అంటున్నారు నిపుణులు. మరి అలాంటి అలవాట్లు ఏంటో ఒకసారి చూద్దామా..

### రోజంతా కూర్చొని ఉండటం:

గంటల కొద్దీ టీవీలకు, మొబైల్ స్క్రీన్లకు ఎదురుగా కూర్చొని టైం వేస్ట్ చేయడం ఆపండి. ఇలా చేయడం వల్ల మీ మెమొరీశక్తి తగ్గిపోయే విధంగా మెదడులో మార్పులు చేస్తుంది. గంటకొకసారి స్వల్ప విరామం తీసుకుంటూ కాస్త దూరం నడిచేలా ప్లాన్ చేసుకోండి.



### ఎక్సర్‌సైజ్ చేయకపోవడం:

శారీరక శ్రమ తగ్గిపోవడం మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తుందట. చాలా అధ్యయనాల్లో రుజువైన విషయమేమిటంటే, ఎక్సర్‌సైజ్ డైలీ చేసే వారిలో జ్ఞాపక శక్తి తగ్గిపోవడం తక్కువగా కనిపించిందట. అంతేకాకుండా, మెదడులోని జ్ఞాపక శక్తికి కారణమయ్యే హిప్పోక్యాంపస్ అనే భాగానికి సపోర్ట్ అందిస్తుంది. వయస్సు ఎక్కువైందనో, ఇతర కారణాలతో ఖాళీగా కూర్చోకుండా సింపుల్ యాక్టివిటీస్ చేస్తుండండి. వాకింగ్ లాంటి సింపుల్ వ్యాయామాలు చేస్తుండటం వల్ల కలిగే ఫలితాలు చూసి మీరే ఆశ్చర్యపోతారు.

### ఒత్తిడి తీసుకోవడం:

ప్రతి విషయానికి ఆలోచిస్తూ ఉంటే, న్యూరోటిజం వస్తుందని గుర్తించండి. ఇది మెదడు సైజును చిన్నగా చేయడంతో పాటు జ్ఞాపక శక్తిని తగ్గిస్తుంది. ఒత్తిడి నుంచి బయటపడేలా రిలాక్సేషన్ టెక్నిక్స్ పాటించండి. యోగా, ధ్యానం లాంటివి చేస్తుండండి.





### రక్తపోటును నిర్లక్ష్య చేయడం:

హైబీపీ అయినా లోబీపీ అయినా కచ్చితంగా మెదడుపై ప్రభావం చూపిస్తుంది. మెదడుకు రక్త సరఫరా అయ్యే వేగాన్ని తగ్గించేస్తుంది. ఫలితంగా మెదడులోని కణాల తీరు మారిపోతుంది. దీని కోసం రక్తపోటును అదుపులో అంటే 120/80 గా మెయింటైన్ చేయండి.

### ఫాస్ట్ ఫుడ్ తినడం, షుగరీ డ్రింక్స్ తాగడం:

మీరు తీసుకునే ఆహారంలో షుగర్ లేదా ఫ్యాట్ ఎక్కువ కాకుండా చూసుకోండి. ఈ అలవాట్లు గుండెకు మాత్రమే కాదు మెదడుకు కూడా అనారోగ్యాన్ని తెచ్చిపెడతాయి. వాటికి బదులుగా చేపలను, కూరగాయలను, ధాన్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల బ్రెయిన్ హెల్త్ మెరుగవుతుంది.



### ఒంటరితనం:

ప్రశాంతత పేరుతో చాలా మంది ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. నిజానికి ఒంటరితనం జ్ఞాపక శక్తిని తగ్గించి మతిమరుపుకు కారణమవుతుంది. మీ ఆలోచనలకు తగ్గ వ్యక్తులతో కలిసి టైం స్పెండ్ చేయండి. ఒంటరిగా గడిపేవారికి వినడం ఇష్టం ఉండదు. అలా కాకుండా ఎదుటివారు చెప్పే మాటలు ఎక్కువగా వింటూ ఉండండి.

### నిద్ర గురించి పట్టించుకోకపోవడం:

నిద్రకు సరిగా సమయం కేటాయించకపోవడం వల్ల మీ ఫోకస్ తగ్గిపోతుంది. ఫలితంగా మానసిక సామర్థ్యం తగ్గిపోతుంది. కనీసం ప్రతి రోజూ రాత్రి ఏడు గంటల సేపు నిద్రపోవడం ముఖ్యమని తెలుసుకోండి.



### ఆడుకోవడానికి సమయం ఇవ్వకపోవడం:

ఆటలు మెదడుకు పని పెంచేలా చేస్తాయి. జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తాయి. సరదాగా ఉంచుతూనే మెదడు పనితీరును కాపాడతాయి. ఆటల కోసం సమయం ఇవ్వకపోవడం వల్ల మెదడు ఆరోగ్యం పెంపొందించుకునే అవకాశాన్ని కోల్పోతారు. దీని కోసం మీకున్న రకరకాల హాబీలను ఎంజాయ్ చేయండి. పుస్తకాలు చదవడం, పజిల్స్ పూర్తి చేయడం వంటివి కూడా మెదడును ఎంగేజ్ చేయడానికి ఉపయోగపడతాయి.





# పిల్లల ముందు పేరెంట్స్ చేయకూడని మూడు పనులు

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడే తాపత్రయం అంతా ఇంతా కాదు. వారికి ఉజ్వల భవితను అనుక్షణం ఆలోచిస్తుంటారు. కానీ వాళ్లు పిల్లల ముందు చేసే కొన్ని పనులే పిల్లల జీవితాలను ప్రమాదంలో పడేస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ మాట ఎవరో అంటుంది కాదు.. చాణుక్యుడు చెప్పిన మాట ఇది. చాణుక్యుడు చిన్నపెద్దా తేడా లేకుండా అందరికోసం ఎన్నో విలువైన న్యాయసూత్రాలు చెప్పాడు. అందులో భాగంగా జీవితాన్ని ఎలా గడపాలి చెప్పడంతో పాటు.. క్లిష్టపరిస్థితుల్లో కూడా ఎలా ప్రవర్తించాలి అన్నది వివరించారు. ఆయన పిల్లలను ఎలా పెంచాలి అన్న అంశాన్ని కూడా చెప్పారు. పిల్లల ముందు తల్లిదండ్రులు చేసే ఎలాంటి పనులు.. వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి, ప్రమాదంలో పడేస్తాయి అన్న అంశాలను కూడా ఆయన చెప్పారు. తల్లిదండ్రుల నోటి నుంచి వచ్చే ప్రతిమాట పిల్లలపై ప్రభావం చూపుతుందని అందుకే పిల్లలు దగ్గర్లో ఉన్న సమయంలో ఆచితూచి మాట్లాడాలని చాణుక్యుడు అంటున్నాడు. పిల్లలు చిన్నప్పుడు వారి పరిసరాల్లో తల్లిదండ్రులు ఎలా ప్రవర్తిస్తారో.. పిల్లలు పెద్దయిన తర్వాత కూడా అదేలా ప్రవర్తిస్తారని ఛాణుక్యుడు అంటున్నారు. అందుకే పిల్లలు చుట్టుపక్కల ఉన్నప్పుడు తల్లిదండ్రులు చేయకూడని కొన్ని విషయాలను చాణుక్యుడు చెప్పాడు. అవేంటో తెలుసా..

పిల్లల ముందు కించపరిచే పదాలు, దూషనలు చేయకూడదు. చెడు పదాలను తప్పిదాలి కూడా మాట్లాడకూడదు. వారి ముందు చెడు పదాలు, నోరుజారి మాట్లాడటం చేస్తే వారు భవిష్యత్తులో అదే నేర్చుకుంటారు. అవి మరింత సమస్యలకు దారితీస్తుంది. పిల్లలను నాగరికులుగా తమ బాధ్యతను గుర్తించి తదనుగుణంగా నడుచుకోవాలి. పిల్లల ముందు చాలా మర్యాదగా ఉంటే.. వారు కూడా అదే నేర్చుకుంటారని, పెరిగే కొద్దీ వారు కూడా మర్యాదగా ప్రవర్తించడం నేర్చుకుంటారు.


పిల్లల ముందు ఒట్లు వేయడం, ప్రమాణాలు చేయడం చేయకూడదు. ఏ తల్లిదండ్రీ కూడా తమ పిల్లల ముందు ఈ తప్ప ఎట్టిపరిస్థితుల్లో చేయకూడదు. ఇది పిల్లల మనస్సులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల ముందు మాట్లాడేటప్పుడు గౌరవంతో మాట్లాడాలి. ఇతరుల గురించి కూడా మంచే మాట్లాడాలి.



పిల్లల ముందు అబద్ధాలు కూడా ఆడకూడదు. వారి ముందే అబద్ధాలు చెప్తే.. అబద్ధాలు చెప్పడం తప్ప కాదన్న భావన వారిలో పెరుగుతుంది. మీ అబద్ధాలలో పిల్లలను కూడా కలిపితే వారిలో మీపై గౌరవం, నమ్మకాన్ని కోల్పోతారని చాణుక్యుడు చెప్తున్నాడు. వీళ్లు మీకు కూడా అబద్ధాలు చెప్పడం ప్రారంభించే అవకాశం ఉందని, అందుకే పిల్లల ముందు అబద్ధాలు చెప్పకపోవడమే మంచిదని చాణుక్యుడు అంటున్నాడు.

తల్లితండ్రులు తమ పిల్లల ముందు గొడవ పడడం, ఇతరుల తప్పుల గురించి గట్టిగా మాట్లాడడం వంటివి చేస్తుంటారు. ఇది చాలా పెద్ద తప్పు అని చాణక్యుడు చెప్పాడు. ఇలా చేయడం వల్ల పిల్లలకు తల్లిదండ్రుల పట్ల గౌరవం పోతుంది. అందువల్ల, పిల్లలు మిమ్మల్ని అవమానించడానికి, చెడుగా చిత్రీకరించడానికి వెనుకాడరు. అందుకే ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని చాణక్యుడు చెబుతున్నాడు.





# మాల్దీవ్స్ టు నెట్స్

## ఐపీఎల్ కోసం రంగంలోకి ముంబై దిగ్గజం..!

**ముంబై:** పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ కోసం రోహిత్ శర్మ సిద్ధమవుతున్నాడు. రెండు రోజుల క్రితం కుటుంబంతో కలిసి మాల్దీవ్స్ లో వెకేషన్‌లో సరదాగా గడిపిన రోహిత్.. స్వదేశం వస్తూనే నేరుగా ముంబై స్క్వాడ్‌తో కలిశాడు. మంగళవారం సహచరులు, కోచ్ మహేల జయవర్ధనేతో కాసేపు ముచ్చటించిన హిట్‌మ్యాన్.. కిట్ బ్యాగ్‌తో మైదానంలోకి దిగాడు. నెట్స్‌లో బ్యాటింగ్, ఫీల్డింగ్.. ప్రాక్టీస్ చేసిన రోహిత్ ఐపీఎల్‌లో రఫ్ఫాడించాలనే కసితో ఉన్నాడు. ఐపీఎల్ దిగ్గజ కెప్టెన్లలో ఒకడైన రోహిత్ శర్మ మరో సీజన్‌కు రెఢీ అవుతున్నాడు. గత సీజన్‌లో దంచేసిన హిట్‌మ్యాన్ (15 మ్యాచుల్లో 418 పరుగులు) ఈసారీ శుభారంభాలు ఇవ్వాలనే కసితో ఉన్నాడు. మంగళవారం ముంబై స్క్వాడ్‌తో కలిసిన రోహిత్ వెంటనే బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టాడు. శార్దూల్ ఠాకూర్, ఇతర ముంబై బౌలర్లను కాచుకున్న అతడు.. డిఫెన్స్, భారీ షాట్లు సాధన చేశాడు. అనంతరం సహచరులతో కలిసి ఫీల్డింగ్ చేశాడు. మొన్నటి వరకూ టీ20 ప్రపంచకకప్ అంబాసిడర్‌గా మైదానాల్లో సందడి చేసిన రోహిత్.. కాస్త బ్రేక్‌లో మాల్దీవ్స్‌లో కుటుంబంతో కలిసి సేదతీరాడు. ఐపీఎల్‌కు కౌంట్‌డౌన్ తన కెప్టెన్సీలో ముంబైని ఐదుసార్లు (2013, 2015, 2017, 2019, 2020) ముంబైని ఛాపియన్‌గా నిలిపిన రోహిత్.. గత రెండేళ్లుగా హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడుతున్నాడు.





# మానసికంగా కుంగిపోయా!

- విజయాల కంటే పరాజయాలే ఎక్కువ
- వరల్డ్ కప్ నా చిన్ననాటి కల
- ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డా
- సంజు భావోద్వేగ వ్యాఖ్యలు!

**ఢిల్లీ:** టీమిండియా స్టార్ క్రికెటర్ సంజు శాంసన్ తన కెరీర్, లక్ష్యాల గురించి భావోద్వేగ వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు వరల్డ్ కప్ గెలిపించడం తన చిన్ననాటి కల అని, దాన్ని నిజం చేసుకోవడానికి ఎన్నో సంవత్సరాలు కృషి చేశానని తెలిపాడు. వరల్డ్ కప్ లక్ష్యాన్ని సాధించాలనే కోరిక తన మనసులో ఎప్పుడూ ఉండేదని, దాన్ని ప్రతిరోజూ ఊహించుకుంటూ ధ్యానం చేసేవాడినని వెల్లడించాడు. తన క్రికెట్ ప్రయాణంలో ఎన్నో అడ్డంకులు, వైఫల్యాలు ఎదురయ్యాయని పేర్కొన్నాడు. కెరీర్‌లో విజయాల కంటే పరాజయాలే ఎక్కువ అని, ఓ సమయంలో మానసికంగా కుంగిపోయా అని సంజు చెప్పుకొచ్చాడు. తాజాగా సంజు శాంసన్ మాట్లాడుతూ... '2019లో ఐదు సంవత్సరాల గ్యాప్ తర్వాత తిరిగి జట్టులోకి వచ్చా. ఆ సమయంలో కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ నాతో మాట్లాడాడు. జట్టులోకి వచ్చాక నీ లక్ష్యం ఏంటి? అని అడిగాడు. నేను ఎలాంటి సందేహం లేకుండా భారత్‌కు వరల్డ్ కప్ అందించడమే నా టార్గెట్ అని చెప్పా. అప్పటి నుంచి 2026 వరకూ అదే లక్ష్యంతో కృషి చేశా. నా ప్రయాణంలో ఎన్నో అడ్డంకులు, వైఫల్యాలు ఎదురయ్యాయి. చిన్నప్పటి నుంచి ఎన్నోసార్లు కిందికి పడిపోయా. విజయాల కంటే పరాజయాలే ఎక్కువగా చూశా. అందుకే వైఫల్యాలను ఎలా ఎదుర్కోవాలో నాకు బాగా తెలుసు. అదే నా బలం'అని వివరించాడు. 'వరల్డ్ కప్ 2026 ముందు గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నా. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో విఫలమయ్యా. ఆ సమయంలో నేను మానసికంగా కుంగిపోయా. కానీ నాలుగు ఐదు రోజుల్లోనే తిరిగి లేచి నిలబడగలిగా. నాలో ఉన్న పట్టుదలే మళ్లీ విజయాల దిశగా నడిపించింది. చివరకు భారత జట్టుకు వరల్డ్ కప్ గెలిపించాలనే కల నెరవేరింది. నా జీవితంలో చివరి శ్వాస వరకు ఇది గుర్తుంటుంది' అని సంజు శాంసన్ భావోద్వేగంగా వెల్లడించాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో ఆడిన 5 మ్యాచుల్లో 3 హాఫ్ సెంచరీలు చేసి.. 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా సంజు నిలిచాడు.

# టీ20ల్లో అమేలియా కొత్త చరిత్ర

## అత్యంత వేగంగా వెయ్యి పరుగులు, వంద వికెట్లతో రికార్డు..!



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కేర్ చరిత్ర సృష్టించింది. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ద్వైపాక్షిక సిరీస్‌లో చెలరేగిపోతున్న కివీస్ కెప్టెన్ రెండో టీ20 మ్యాచ్‌లో వందో వికెట్ సాధించింది. తద్వారా టీ20ల్లో ఆమె అరుదైన మైలురాయిని అధిగమించింది. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా వెయ్యికి పైగా పరుగులు బాదేసి, వందకు పైగా వికెట్లు తీసిన మహిళా క్రికెటర్‌గా అమేలియా అవతరించింది. ఈ ఆల్‌రౌండర్ 94వ ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ సొంతం చేసుకుంది. తద్వారా ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా వెయ్యికి పైగా పరుగులు, వందకు పైగా వికెట్లతో చరిత్ర లిఖించిందీ డాషింగ్ బ్యాటర్. మొత్తంగా.. తమ దేశం నుంచి ఈ ఘనత సాధించిన మూడో క్రికెటర్ తనే. ఆమె కంటే ముందు సోఫీ డెవినె, మిచెల్ శాంట్నర్ ఈ మార్క్ అందుకున్నారు.

### క్యారీ చాన్.. 74 ఇన్నింగ్స్‌ల్లోనే


ఓవరాల్‌గా చూస్తే.. అసోసియేట్ నేషన్స్ క్రికెటర్ క్యారీ చాన్ 74 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని దాటింది. పురుషుల క్రికెట్‌లో బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ వెటరన్ ఆటగాడు 84 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యికి పైగా రన్స్, వందకు పైగా వికెట్లు సాధించాడు. మహిళా క్రికెటర్ల పరంగా చూసుకుంటే... దీప్తి శర్మ (భారత్), నిదా దార్(పాకిస్థాన్), ఎలీసా పెర్రీ(ఆస్ట్రేలియా), సోఫీ డెవినె(న్యూజిలాండ్), హీలీ మాథ్యూస్(వెస్టిండీస్)లు ఈ క్లబ్‌లో ఉన్నారు.

# ముంబై మహిళల టీ20 లీగ్‌కు వేళాయె

**ముంబై :** ముంబై క్రికెట్ అసోసియేషన్(ఎమ్‌సీఏ) మరో వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. ఇప్పటికే పురుషుల టీ20 లీగ్ ద్వారా దేశ వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించిన ఎమ్‌సీఏ తాజాగా తొలిసారి మహిళల లీగ్‌కు సిద్ధమైంది. దేశంలో మహిళల క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుంటూ ఎమ్‌సీఏ అరంగేట్రం టీ20 లీగ్ ద్వారా ప్రతిభ కల్గిన ప్లేయర్లను వెలుగులోకి తీసుకొచ్చేందుకు సమాయత్తమైంది. ఇందులో భాగంగా సోమవారం రెండు టోర్నీలకు సంబంధించిన ట్రోఫీలను టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్‌శర్మ ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమంలో ముంబై క్రికెటర్ సయాలీ సత్గరెతో పాటు ఎమ్‌సీఏ అధ్యక్షుడు అజింక్యా నాయక్, అశిష్ షెలార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ 'క్రికెట్ అభివృద్ధి కోసం ఎమ్‌సీఏ చేస్తున్న కార్యక్రమాలపై సంతోషంగా ఉన్నాను. కేవలం ఐపీఎల్ ద్వారానే కాకుండా టీ20 ముంబై లీగ్ ద్వారా మరింత మంది యువ ప్లేయర్లకు అవకాశం కల్పిస్తున్నది. ముంబై టీ20 లీగ్‌లో ఆడిన ప్లేయర్లలో చాలా మంది ఐపీఎల్‌తో పాటు జాతీయ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్నారు' అని అన్నాడు.



# ఆస్పత్రిపై దాడి యుద్ధ నేరమే: రషీద్ ఖాన్





**బాగ్దాద్:** ఆఫ్ఘనిస్తాన్‌లో ఓ డ్రగ్స్ చికిత్సాలయంపై సోమవారం రాత్రి పాకిస్థాన్ ఆకస్మిక దాడి చేసింది. ఆ దాడి వల్ల కాబూల్‌లోని ఆస్పత్రిలో 400 మంది మృతిచెందగా, మరో 250 మంది గాయపడ్డారు. డ్రగ్ రిహాబిలిటేషన్ ఆస్పత్రిపై రాత్రి 9 గంటలకు దాడి జరిగినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి హమ్‌దుల్లా ఫిత్రత్ తెలిపారు. అయితే ఈ ఘటన పట్ల ఆఫ్ఘన్ క్రికెటర్ రహీద్ ఖాన్ స్పందించారు. పాక్ మిలిటరీ చర్యను ఆయన ఖండించారు. పాకిస్థాన్ వైమానిక దాడుల వల్లే ప్రాణనష్టం జరిగినట్లు ఆ క్రికెటర్ చెప్పారు. పవిత్రమైన రంజాన్ మాసం సమయంలో ఈ దాడి జరగడం దారుణమన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో రషీద్ ఖాన్ రియాక్ట్ అయ్యారు.

సాధారణ పౌరులు చనిపోవడం బాధగా ఉన్నట్లు చెప్పారు. ఇండ్లను, విద్యా సంస్థలను, వైద్య కేంద్రాలను కావాలని లేదా అనుకోకుండా అటాక్ చేసినా అది యుద్ధ నేరమే అవుతుందని రషీద్ పేర్కొన్నారు.




# వివాదంలో సర్కే చునర్ తేరీ సాంగ్

కన్నడ నటుడు ధ్రువ సర్జా కథానాయకుడిగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'ఐఆ: ది డెవిల్' భారీ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని 'సర్కే చునర్ తేరి సర్కే' అనే స్పెషల్ సాంగ్ అశ్లీలంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పాటపై నిషేధం విధించాలని కోరుతూ ముంబైకి చెందిన ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌తో పాటు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అత్యంత అశ్లీలంగా, అసభ్యకరంగా ఉన్నాయని, ముఖ్యంగా మైనర్లకు హాని కలిగించే విధంగా ఉన్నాయని జిందాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. యూట్యూబ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విచ్చలవిడిగా ప్రచారంలో ఉన్న ఈ పాట, పబ్లిక్ డెన్సీని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ పాటలో ఉపయోగించిన పదజాలం మరియు నృత్య రీతులు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఇది సమాజంలో అసభ్యతను ప్రోత్సహిస్తుందని జిందాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాటకు సాహిత్యం రాసిన రాకీబ్ ఆలం, దర్శకుడు ప్రేమ్, సంగీత దర్శకుడు అర్జున్ జన్య మరియు గాయని మంగ్లీ వంటి వారిని కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించాడు. ఇప్పటికే ఈ అంశంపై ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్‌లో కూడా విడిగా క్రిమినల్ ఫిర్యాదు నమోదైందని, పిల్లల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ పాటను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.






# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ

విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.

# గాడ్ ఫాదర్ దర్శకుడితో పవన్ మూవీ అంటూ ప్రచారం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరోవైపు సినిమాలను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆయన కొత్త ప్రాజెక్టుల గురించి ఏదో ఒక వార్త హల్చల్ చేస్తూనే ఉంది. తాజాగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు మోహన్ రాజా, పవన్ కళ్యాణ్ కాంబినేషన్‌లో ఒక భారీ సినిమా రాబోతుందంటూ వినిపించిన వార్తలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. పవర్ స్టార్‌తో సినిమా గురించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టమైంది. పవన్ నెక్ట్స్ లైనప్‌లో ఉన్న సినిమాల్లో ఓజీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్‌తో పాటు హరిహర వీరమల్లు పార్ట్ 2 కూడా ఉంది. అలాగే.. సురేందర్ రెడ్డితో ఓ సినిమా చేయ-ంబోతున్నారు. నెక్ట్స్ పవన్ నుంచి ఇమ్మీడియేట్‌గా సెట్స్ పైకి వెళ్లనున్న సినిమా సురేందర్ రెడ్డిదే. ఓజీ, వీరమల్లు సీక్వెల్స్ ఎప్పుడు ఉంటాయనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతానికైతే.. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు.



# ప్రభాస్ .. ఫౌజీ దసరాకు పక్కా

## శరవేగంగా సాగుతున్న షూటింగ్

ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామి సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.